క్లుప్తంగా

సీపీఎం అభ్యర్థులను గెలిపించాలి

చౌటుప్పల్ : నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు చేసే సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు అన్నారు. పట్టణ కేంద్రంలోని రంగారెడ్డి స్మారక భవనంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయొద్దన్నారు. మునుగోడు అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి జహంగీర్, రఘుపాల్, సైదులు, కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, బాలయ్య, మోహన్, శ్రీను, అశోక్ ఉన్నారు.

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా

భువనగిరి రూరల్ : భువనగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని సీపీఎం అభ్యర్థి కొండమడుగు నర్సింహ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి, బొల్లెపల్లి, ఆకుతోటబావితండ, సూరేపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు దాసరి పాండు, గడ్డం వెంకటేష్, కొండ అశోక్, వెంకటేష్, కొండాపురం యాదగిరి, ముత్యాలు, శివ, కిషన్ పాల్గొన్నారు.

మందుల సామేల్‌కు మద్దతు

మోత్కూరు : తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌కు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అనుబంధ సంఘాల సీనియర్ నాయకుడు కందుకూరి సోమయ్య తెలిపారు. బుధవారం మోత్కూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో 60వేల ఓట్లు గల మాదిగలు ఈ నెల 30న జరుగబోయే ఎన్నికల్లో మాదిగ ఉప కులాలు, ప్రజలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి రాజకీయ పార్టీల కతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండే స్థానికుడైన మందుల సామేల్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ మోత్కూరు మండల అధ్యక్షులు కూరెళ్ల శ్రీరాములు, నాయకులు పల్లె నర్సింహ్మ, మెంట పక్కీరు, యాదగిరి, నర్సింహ, కె.అవిలయ్య, రాజు, నవీన్, ఎం.నవీన్, వి.కృష్ణ, శ్రీకాంత్, మహేష్, చింటు, సందీప్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మోత్కూరు : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మోత్కూరు మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు మన్నె బీమయ్య బుధవారం ఆ పార్టీకి రాజీనామా చేసి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు కళ్యాణ్‌చక్రవర్తి, జంగ శ్రీను, కోమటి మత్స్యగిరి, మర్రి అనిల్‌కుమార్, కందుల విక్రాంత్, దాసరి సోమయ్య, బయ్యని రాజు, నల్ల ప్రభాకర్, బోడ శ్రీను, జంగ నర్సయ్య, చొల్లేటి నరేష్, క్రాంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి..

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో గ్రామానికి చెందిన తాటిపాముల రాము, వేణు, రాజు, కొమ్ము నరేందర్, చెరుకు మధు, అన్నెబోయిన నరేష్, బొడిగె వినయ్, దాస్ శ్రీను, సుల్తాన్ పాల్గొన్నారు.

పల్లెర్లలో ఫ్లాగ్‌మార్చ్

ఆత్మకూరు(ఎం) : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన మండలంలోని పల్లెర్లలో కేంద్ర బలగాలు ఎస్ఐ దొమ్మేటి నాగరాజు ఆధ్వర్యంలో బుధవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ రావాలి

- బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ : అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ బీఆర్ఎస్సే రావాలని భువనగిరి బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పహిల్వాన్‌పురం, టేకుల సోమారం, ఎదుల్లగూడెం, ప్రొద్దటూరు, మాందాపురం, కంచెనపల్లి, రెడ్లరేపాక, దాసిరెడ్డిగూడెం, అక్కంపల్లి, నాతాళ్లగూడెం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వాలు పేదల సంక్షేమాన్ని విస్మరించాయని అన్నారు. అనంతరం పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన యువకులు శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పార్టీ నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, వంగాల వెంకన్న, తుమ్మల వెంకట్‌రెడ్డి, సురకంటి వెంకట్‌రెడ్డి, పనుమటి మమత నరేందర్‌రెడ్డి, పలుసం రమేష్, కీసర్ల సత్తిరెడ్డి, ముద్దసాని కిరణ్‌రెడ్డి, ఎలిమినేటి జంగారెడ్డి, బద్దం సంజీవరెడ్డి, కుసంగి రాములు, మొగుళ్ల శ్రీనివాస్, కునపురి కవిత, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కులవృత్తులకు చేయూతనిచ్చింది బీఆర్ఎస్సే

భూదాన్‌పోచంపల్లి : కులవృత్తులకు చేయూతనిచ్చింది బీఆర్ఎస్సే అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మైల ఐలయ్య ఆధ్వర్యంలో 200 మంది కురుమ సంఘం నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్‌చైర్మన్ లింగస్వామి, రమేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.


వలిగొండ : ప్రొద్దటూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ : బీఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సతీమణి పైళ్ల వనిత అన్నారు. బుధవారం మండలంలోని గొల్లెపల్లి గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు శివశాంత్ రెడ్డి, జువ్వి మంజుల, గూడూరు శ్రీధర్ రెడ్డి, ఆవుల నర్సింహ, కల్కురి నర్సింహ, తోట శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, మల్లేష్, యాదయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయాలి : మన్విత రెడ్డి

బీబీనగర్ : భువనగిరిలో పైళ్ల శేఖర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఆయన కూతురు మన్విత రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఆమె ఇంటింటి ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోషరమేష్, ప్రేమలత, వేణుగోపాల్, ఎంపీటీసీ విజయలక్ష్మి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మూడో సారి గెలిపించాలని కోరుతూ బుధవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, కో ఆప్షన్ సభ్యుడు ఇట్టబోయిన సబిత గోపాల్, ప్రవీణ్‌రెడ్డి, రాజేందర్‌రెడి పాల్గొన్నారు.


వలిగొండ : గొల్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న పైళ్ల వనిత


భువనగిరి : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి

- తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గానికి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి చేశానని.. మరోసారి ఆశీర్వదించి అధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని సదర్శాపురం, దాచారం గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే మరోసారి భారీగా ఓట్లు వేసి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. తొమ్మిది సంవత్సరాల పాటు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను మీ కోసం విజయవంతంగా చేయించానని, కూలి రూపంలో ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ప్రజలను అభ్యర్థించారు. మరోసారి తనను గెలిపిస్తే 8మండలాల్లోని 15వేల మంది దళితులకు దళిత బంధు ఇస్తామని సీఎం కేసీఆర్ తిరుమలగిరిలో ఇచ్చిన హామీని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, సీహెచ్.మహేందర్, సర్పంచ్‌లు వర్రె కవిత, అండెం రజిత, ధర్మేందర్‌రెడ్డి, రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, పొన్నబోయిన రమేష్, వస్తాద్, సూరారం యాదగిరి, అండెం రాజిరెడ్డి, నర్సయ్య, యాదయ్య, భిక్షం, సోమిరెడ్డి పాల్గొన్నారు.


మోత్కూరు : దాచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

అడ్డగూడూరు : అభివృద్ధిని చూసి మరోసారి తనను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం అడ్డగూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు కాదు.. 60గ్యారంటీ పథకాలు ఇచ్చిన నమ్మె పరిస్థితిలో ప్రజలు లేరన్నారు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, సర్పంచ్ బాలెంల త్రివేణిదుర్గయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ ఓర్సు లక్ష్మి, సత్యం గౌడ్ , ఉపసర్పంచ్ రణదీర్ రెడ్డి, దేవగిరి, జనార్ధన్‌రెడ్డి, విద్యాసాగర్,బాలెంల అరవింద్, గూడెపు పరమేష్, బాబుమహాజన్, బాలరాజు, నర్సిరెడ్డి,పురుషోత్తం రెడ్డి వీరలక్ష్మి, వినోద, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

- ఆలేరు బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

రాజాపేట : ఒక్క అవకాశం ఇస్తే ఆలేరును అభివృద్ధి చేస్తానని బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని బొందుగుల, పారుపల్లి, బూర్గుపల్లి, కుర్రారం, జాల, కొత్తజాల, సింగారం, పాముకుంట, దూదివెంకటాపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే ఆలేరుకు చేసిందేమీ లేదన్నారు. ఆలేరు దిశ, దశ మారేది బీజేపీ తోనేనన్నారు. తెలంగాణ వస్తే నీళ్లు, నియామకాలు ఏర్పడుతాయనకుంటే నిరుద్యోగులకు నిరాశే మిగిలిందన్నారు. . కేసీఆర్ పాలనలో అభివృద్ధి పేరుతో అప్పుల తెలంగాణగా మార్చారన్నారు. అందరికి ఉచిత విద్య, వైద్యం అందించడమే బీజేపీ లక్ష్యమన్నారు. బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి తనని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని బొందుగుల గ్రామానికి చెందిన పలువురు యువకులు బుధవారం బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ సమక్షంలో ఆ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా నాయకులు కస్తూరి మాధురి, ఎంపీటీసీ రాజు, నాయకులు శీలం పాపిరెడ్డి, గవ్వల సిద్దేశ్వర్, వీరయ్య, గాండ్ల నర్సింరావు, దాచపల్లి శ్రీను, శేఖర్‌రెడ్డి, బెడిదె కృష్ణ, కోయ మధు, నాగేష్, బర్మ శ్రీశైలం, రవి, సంజీవరెడ్డి, వెంకటేశ్, భాను, మార్క శివ, రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


బొందుగులలో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్

భువనగిరిని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతా


భూదాన్‌పోచంపల్లి : మహిళలకు దండం పెడుతున్న గూడూరు నారాయణరెడ్డి


భువనగిరి రూరల్ : కండువా కప్పి పార్టీలో చేర్చుకుంటున్న గూడూరు నారాయణ రెడ్డి

- భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి

భూదాన్‌పోచంపల్లి : భువనగిరిని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దుతానని బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దరావులపల్లి, గౌస్‌కొండ, రాంలింగంపల్లి, ఇంద్రియాల, శివారెడ్డిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రాంతంలో ఐటీ పరిశ్రమలు నెలకొల్పి 30లక్షల మందికి ఉపాధి కల్పిస్తానని హామీ ఇచ్చారు. మూసీ ప్రక్షాళన చేస్తానని, సంగెం, రుద్రవెల్లి, ఇంద్రియాల బ్రిడ్జి నిర్మాణం, తన సొంత నిధులతో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.3100ల మద్దతు ధర, పేదలకు రూ.10 లక్షల వరకు కార్పొరేట్ వైద్యం, ఉజ్వల లబ్ధిదారులకు ఏడాదికి నాలుగు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల అధ్యక్షుడు చొక్కారెడ్డి, పాండు, అంజయ్య, రాజు, మహేశ్, వినయ్‌చారి, సుదర్శన్‌రెడ్డి, బస్వయ్య పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : రామలింగంపల్లిలో మాట్లాడుతున్న గూడూరునారాయణ రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు పిన్నం గణేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆగచారి బుధవారం బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి యువసేన అధ్యక్షుడు వల్దాస్ రాజ్ కాళభైరవ, తిమ్మాపురం బూత్ అధ్యక్షుడు తోటకూర నవీన్, వీరస్వామి వలందాసు, పాండు, గండయ్య, హరినాథ్ పాల్గొన్నారు.

మరింత అభివృద్ధికి మరో అవకాశం ఇవ్వాలి

- ఆలేరు బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

గుండాల: ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అనంతారం, సుద్దాల, బ్రాహ్మణపల్లి, రామారం, నూనెగూడెం, గంగాపురం, మరిపడిగ, సీతారాంపురం, వెల్మజాల, బూర్జుబావి, మాసాన్‌పల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేళ్లలో గుండాల మండలానికి గోదావరి జలాలను తెచ్చి బీడు భూములను సాగు భూమిగా మార్చామన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు మూడోసారి అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గూడ ఉపేంద్ర, బండారు సంధ్య, పబ్బూరి గాయత్రి, తూనం రమేష్, దుంపల శ్రీనివాస్, మాధవి, సంగి బాలకృష్ణ, రాధిక, మండల పార్టీ అధ్యక్షులు ఖలీల్, నాయకులు ఎం.రామకృష్ణారెడ్డి, జి.పాండరి, బడక మల్లయ్య, నగేష్, వై.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మాయమాటలు నమ్మి ఆగం కావొద్దు

యాదగిరిగుట్ట : కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఆగం కావొద్దని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని 6వ వార్డు, 10వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు, రాజాపేట మండలం కొండ్రెడ్డిచెర్వుకు చెందిన కాంగ్రెస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పరి లక్ష్మీనారాయణ, ఉచ్చంతల కనకయ్య, ఉప్పరి వెంకటేష్, కర్రె గణేష్, ఉచ్చంతల నర్సింహులుతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.కార్యక్రమంలో గుట్ట పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, ఎరుకల హేమేందర్‌గౌడ్, ఆవుల సాయి యాదవ్, తోకల నర్సింహులు, కర్రె ఎల్లేష్, శ్రీను, సర్పంచ్ చెరుకు విజయ కనకయ్య, ఉపసర్పంచ్ పండుగ భాగ్యమ్మ పెద్దులు, యువజన విభాగం అధ్యక్షుడు కర్రె కర్ణాకర్, తోకల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.


గుండాల : అనంతారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి గొంగిడి సునీత

కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష

బొమ్మలరామారం : కేసీఆర్ పాలనే తెలంగాణకు శ్రీ రామరక్ష అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని మర్యాల, సోలిపేట్, తిమ్మాపూర్, జలాల్‌పూర్, బొమ్మల రామారం, గోవింద్ తండాలలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిర్వహించారు. కార్యక్రమంలో కల్లూరి రామచంద్రారెడ్డి, సుధగాని హరి శంకర్ గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారయణ, గూదే బాల్ నర్సింహ, వెంకటేష్‌గౌడ్, గుర్రాల లక్ష్మారెడ్డి, రాజన్ నాయక్, ఎంపీటీసీ అనిత ఈశ్వర్ గౌడ్, సర్పంచ్ దామోదర్ గౌడ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చొల్లేరు గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి గొంగిడి సునీతను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో గవ్వల భాస్కర్, మధు పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న గొంగిడి మహేందర్‌రెడ్డి


గుండాల : ఓటు అభ్యర్థిస్తున్న గొంగిడి సునీత

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

మోటకొండూర్: మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. పార్టీలో చేరినవారిలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎరుకల గణేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు సందపల్లి శ్రీను, వలిగొండ ప్రశాంత్, మంతపురి సాయి ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్రనాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్, కల్లూరి రామచంద్రారెడ్డి, మండల వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్‌గౌడ్, పోతిరెడ్డి సైకిలాబ్‌రెడ్డి, ఆకుల స్వామిగౌడ్, అంబాల హరీష్, బైరపాక యాదగిరి, ఉదయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు మేలు

ఆత్మకూరు(ఎం) : కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి బీర్ల అయిలయ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్ పాలనకు చరమగీతం పాడటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. బంగారు తెలంగాణ చేస్తానని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఆయన కుటుంబాన్ని మాత్రం బంగారు కుటుంబంగా చేసుకున్నాడని విమర్శించారు. అంతకు ముందు మండలంలోని కప్రాయపల్లి, మోదుభావిగూడెం, సిద్దాపురం, కామునిగూడెం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అందిస్తున్న ఆరు గ్యారంటీలను పొందాలంటే చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు బొబ్బల పద్మారెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాశికంటి లక్ష్మీనర్సయ్య, ఉప్పల ముత్యాలు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నీల పద్మ, సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, వరలక్ష్మీశ్రీనువాసరెడ్డి, నర్సింహారెడ్డి, సిద్దులు, అంజ య్య, యాదగిరి, దయాకర్‌రెడ్డి, రాజమణి పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం) : కప్రాయపల్లిలో మాట్లాడుతున్న బీర్ల అయిలయ్య

బీర్ల అయిలయ్య గెలుపునకు కృషి చేస్తా

బీర్ల అయిలయ్య గెలుపునకు కృషి చేస్తామని టీడీపీ నియోజక వర్గ కో-ఆర్డినేటర్ రేగు బాలనర్సయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో బొబ్బల పద్మారెడ్డి, సామ కృష్ణారెడ్డి, మచ్చ నరసింహగౌడ్, కడారి బాలనర్సయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

సభా స్థలం పరిశీలన

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామంలో ఈ నెల 24న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ప్రజాదీవెన సభా స్థలాన్ని బుధవారం ఆ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి బీర్ల అయిలయ్య పరిశీలించారు. ఆయన వెంట గుండ్లపల్లి భరత్ గౌడ్, పలువురు నాయకులు ఉన్నారు.

కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

చౌటుప్పల్ : కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్‌లో బీఆర్ఎస్‌కు చెందిన డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, ఆర్టీఏ బోర్డు మాజీ మెంబర్ తడక చంద్రకిరణ్, షాదీఖాన మాజీ చైర్మన్ ఎం.ఏ.రహీం , బీఆర్ఎస్ 18వ వార్డు అధ్యక్షుడు తడక అమర్, కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు పిల్లలమర్రి యాదగిరితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బుధవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, మదర్‌డైరీ మాజీ చైర్మన్ గంగుల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ గుత్తా ఉమాదేవి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, చెన్నగోని అంజయ్య, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, చింతల వెంకట్ రెడ్డి, తిరుపతి రవీందర్, సత్యనారాయణ, ఎండీ.అబ్బాస్‌బేగం ఉన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆ పార్టీ అభ్యర్థి మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలోని పాడిచేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పేలపూడి సత్యనారాయణ చౌదరితో పాటు మరో 15మంది కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. సత్యనారాయణ చౌదరితో పాటు కప్పె మల్లేష్, దెందె మల్లేష్, బండ లింగయ్య, యాదగిరి, మల్లయ్య, జెట్ట మల్లేష్, తొంట గణేష్, జిట్ట నర్సింహ, వాసు, వెంకటేష్, సురేందర్, అంజయ్య, కప్పె రవి తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

ములాయంసింగ్ యాదవ్‌కు ఘన నివాళి

మోత్కూరు : మండల కేంద్రంలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయంసింగ్ యాదవ్ 84వ జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నిలిగొండ అంజయ్య, బోడ దేవస్వామి, మహ్మద్ యూసుఫ్, శ్రీరామ్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే

భువనగిరిటౌన్ : బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటేనని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు సీఎం కేసీఆర్‌ను ఎప్పుడు బొంద పెట్టాలని ఎదురు చూస్తున్నారన్నారు. భువనగిరి ఎమ్మెల్యే ఒక్కరోజు కూడా అసెంబ్లీలో మాట్లాడలేదని విమర్శించారు. పైళ్ల శేఖర్ రెడ్డి పైసలు నమ్ముకుండని కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ప్రజలను నమ్ముకున్నాడని అన్నారు. ప్రజలను నమ్ముకున్న అనిల్‌కుమార్‌రెడ్డికి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ర్యాలీలో జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, భువనగిరి ఎంపీపీ నరాల నిర్మాలవెంకటస్వామి, నాయకులు పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, జనగాం ఉపేందర్‌రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రమోద్‌కుమార్, రవికుమార్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు ఉన్నారు.

బీఆర్ఎస్‌కు ప్రజలే తగిన బుద్ధి చెప్పాలి

బీబీనగర్: రాష్ట్రంలో అవినీతి పాలన సాగిస్తున్న బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గూడూరు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక నియంతలా వ్యవహరిస్తున్న కేసీఆర్ గద్దె దింపాలన్నారు. అదేవిధంగా అన్నంపట్ల, భట్టుగూడెం, యర్రబెల్లి తండా, జైనపల్లి, గూడూరు, చిన్నరావులపల్లి, బ్రహ్మణపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పల్లెగూడెం గ్రామానికి చెందిన సర్పంచ్ భారతమ్మ కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, సత్తిరెడ్డి, శ్యామ్‌గౌడ్, వేణుగౌడ్, రాజేష్‌బాబు, బాల్‌రెడ్డి, సత్యమణి, నిఖిల్‌రెడ్డి, వాసుదేవ్, శ్రీను పాల్గొన్నారు.


భువనగిరి టౌన్ : ఓటర్లకు అభివాదం చేస్తున్న రాజగోపాల్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి రూరల్ : భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్‌కుమార్ రెడ్డి గెలవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మండలంలోని బొల్లేపల్లి నుంచి భువనగిరి రేణుకా ఎల్లమ్మ గుడి వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కుమారుడు శ్రీరాంరెడ్డి భువనగిరి బైపాస్ వద్ద వారికి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కానుకుంట్ల బాబురావు, క్యాసాని ఇంద్రసేనాయాదవ్, చిన్నపాక బాలస్వామి, కొండమడుగు అశోక్, ఏడుమేకల ప్రసాద్, సందేల మహేష్, లోకవత్ సురేష్, పిలిప్స్, భాస్కర్ పాల్గొన్నారు.


బీబీనగర్ : మహిళలకు దండం పెట్టి ఓటు అభ్యర్థిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు

వలిగొండ : మండలంలోని పులిగిల్ల నుంచి సీపీఎంకు చెందిన పైళ్ల శేఖర్ రెడ్డి, కొంతం తిరుమల్ రెడ్డి, బుగ్గ శ్రీనివాస్‌లు బుధవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. కార్యక్రమంలో తుమ్మల యుగేందర్ రెడ్డి చిలుగురి సత్తిరెడ్డి, కంచె రాములు, కొంతం వెంకట్ రెడ్డి, పరమేష్ యాదవ్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణానికి చెందిన పలువురు మైనార్టీ నాయకులు, యువకులు బుధవారం కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు మహ్మద్ అవైస్‌చిస్తీ పాల్గొన్నారు.

గుర్రం యాదగిరిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి


భువనగిరిటౌన్ : యాదగిరి రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గోద శ్రీరాములు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు, మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతిని బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుర్రం యాదగిరి రెడ్డి ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దంత పరీక్షలు

రామన్నపేట : మండలంలోని ఎన్నారం ప్రాథమిక పాఠశాలలో కామినేని వైద్య కళాశాల ఆధ్వర్యంలో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి,రాజగోపాల్, వైద్యులు బి.సోనాలి,బి. అంజలి, నమత్ర, సీహెచ్ మేఘన, ఉపాధ్యాయులు రమేష్, వెంకటేష్, పీఆర్‌ఓ బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించాలని వినతి

భువనగిరిటౌన్ : పట్టణంలో దర్గాల వద్ద సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వక్ఫ్ ప్రొటెక్షన్ కమిటీ సభ్యులు బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వారం రోజుల పాటు జరిగే ఉర్సును పురస్కరించుకుని దర్గాల వద్ద మంచినీరు, పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని వినతిలో కారారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ కమిటీ సభ్యుడు ఇంతీయాజ్, ఇస్తీయాక్ తదితరులు పాల్గొన్నారు.